ఆ రాత్రే బొంబేకి బయలుదేరాడు లండన్ కెళ్ళే విమానం పట్టుకోడానికి. వీడ్కోలు చెప్పిన నాతో, యిదివరకు ఆత్మగౌరవం లేకపోయినా కనీస సౌకర్యాలుండేవి. యిప్పుడా రెండూలేవు. నాకు పంపే ఆ బాకా చిన పత్రికని మానేసి మరొకటి పంపి తగలడు విసుక్కున్నాడు.

❋

# ఇండియా ఫర్ సేల్

ప్రపంచంలో అత్యంత ప్రసిద్ధమైన ఇల్లది.

వైట్ హౌస్!

అందులోని ఓవల్ ఆఫీస్‌లో అమెరికన్ ప్రెసిడెంట్ జాక్‌సన్ తన ఎదురుగా వున్న టేబిల్ మీద పడేసాడు ప్లాస్టిక్ ఫోల్డర్: దాంట్లోని కాగితాలన్నీ ఆయన క్రితం రోజు ఓసారి, పుదయం ఓసారి చదివాడు. మళ్ళీ ఇంకోసారి తిరగేసి ఆ ఫైల్‌ని టేబిల్ మీద పడేసాడు.

"ఎమేజింగ్" చెప్పాడు జాక్‌సన్.

"ఫెంటాస్టిక్" చెప్పాడు ఆ ఫోల్డర్‌లోని కాగితాలని అంతకురెండు రోజుల ముందే చదివిన సెక్రటరీ ఆఫ్ స్టేట్ డిక్‌సన్.

"ఇంట్రెస్టింగ్?" అడిగాడు అమెరికన్ గూఢచారిశాఖ సెంట్రల్ ఇంటిలిజెన్స్ ఏజన్సీ (సి ఐ ఏ.) డైరెక్టర్ డికెన్‌సన్.

"వెరీమచ్ ఇంట్రెస్టింగ్" చెప్పారు అమెరికన్ ప్రెసిడెంట్ జాక్‌సన్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ డిక్‌సన్ ఒకేసారి.

"అసలెలా సాధ్యమయింది ఇది?" అడిగాడు జాక్‌సన్.

గొంతు సర్దుకున్నాడు డికెన్‌సన్. ఓ సారి టైని సర్దుకుని చెప్ప సాగాడు.

"మా డిపార్ట్మెంట్‌కి ప్రపంచంలో జరిగే ప్రతి విషయమూ తెలియచేసే నిపుణులైన గూఢచారులున్నారు. రోజు ప్రపంచం నించి వచ్చే ఆ సమాచారాన్ని చదివి, దాన్ని ఎనలైజ్ చేసి, అది మనకి శత్రువుల గురించి, మిత్రుల గురించి అంచనా వేయడానికి, మనకి తోడ్పడటానికి అన్ని శాఖలకి చెందిన నిపుణులున్నారు" ఆగి డిక్సన్ ఓసారి చిన్నగా నవ్వి మళ్ళీ చెప్పసాగాడు

"భారతదేశంలోని మన గూఢచారి నించి పదిహేను రోజుల క్రితం తొలిసారిగా ఈ సమాచారం అందింది మొదట నేను నమ్మలేకపోయాను భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు ప్రపంచం దృష్టినే ఆకరించింది. నిజమైన ప్రజాస్వామ్యంలో జరగకూడని అనేక వింతలు, విశేషాలు అక్కడ జరిగాయి. వాటి గురించి రాస్తూ, ఆంధ్రప్రదేశ్ నించి ప్రచురింపబడే తెలుగు దినపత్రికలని యధాతధంగా మనకి పంపసాగాడు మన ఏజెంట్. వాటిని సి ఐ ఏ లోని తెలుగు తెలిసిన ఏజెంట్ రాజకీయాలకి సంబంధించిన వార్తలను ఆంగ్లంలోకి తర్జమా చేసాడు.

ఆ సమాచారాన్ని ఎనలైజ్ చేసిన డెస్క్ ఆఫీసర్స్‌లో ఒకరికి ఫ్లెష్‌లో ఈ ఆలోచన వచ్చింది!

ఓ ప్రపోజనల్ నాకు పంపాడు.... అతనికి వెంటనే ప్రమోషన్ ఇచ్చాను. అది వేరే సంగతి.... నేనా ప్రపోజల్‌ని పరిశీలించాక, భారతదేశంలో ఓ రాష్ట్రం మన ఆధీనంలో వుండటం వల్ల మనకి ఎంతో బలం, లాభం చేకూరుతుందనుకున్నాను.

భారతదేశంలో అత్యధిక శాతం మాట్లాడే భాష ఆభాష మాట్లాడే వారి రాష్ట్రం ఏ పి మన ఆధీనంలోకి, మన చెప్పుచేతల్లోకి రావటం మంచి అవకాశంగా భావించాను.

ఢిల్లీలోని మన ఏజంట్‌కి ఓ సూచన చేసాను పదిరోజుల్లో మన ఏజంట్ నా సూచన మేరకు ఆంధ్రప్రదేశ్‌కి వెళ్ళి ఆ రాష్ట్రంలో ఎన్నుకోబడ్డ దాదాపు నూటఏభై మంది మెంబర్స్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీలని

కాంటాక్ట్ చేసాడు. అందరినీ విడివిడిగా కలసి వాళ్ళతో మంతనాలాడాడు. ఆశలు చూపించాడు పదవులు ప్రామిస్ చేసాను పనులు చేసి పెడతానని ఎర చూపాడు ఫలితంగా మన ఏజంట్ ఆంధ్రప్రదేశ్ ఎం ఎల్ ఏల లోని నూటఎనభై మందిని తన గుప్పిట్లోకి తెచ్చుకున్నాడు. ఆ నూటఎనభై మందికి మన ఏజంట్ ఏం చెబితే అదే వేదం అయితే కొందరు డబ్బు అడిగారు, అడిగిన వారికి తలకో అయిదు కోట్ల రూపాయలు ఇస్తే వాళ్ళు మన సేవకులు అవుతారు. మన బానిసలవుతారు. ఆ డబ్బువారికి అందచేయగానే, ప్రస్తుత ప్రభుత్వం మీద అసమ్మతి తీర్మానం ప్రకటించి ఆ ప్రభుత్వాన్ని కూలగొడతారు ఆ అసమ్మతి వర్గం లీడర్ వెంటనే కొత్త ప్రభుత్వం స్థాపించి, ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసాడు. నెలలోగా గవర్నర్ కోరినట్లుగా తన బలాన్ని అసెంబ్లీలో రుజువు చేసుకుంటాడు. ఆ తర్వాత ఆ సి.యం.ఏం చేయాలన్నా ఒకప్పటి ముఖ్యమంత్రులు ఢిల్లీకి వెళ్ళి హైకమాండ్ని సంప్రదించునట్లుగా, ఢిల్లీకి వెళ్ళి మన ఏజంట్ని సంప్రదించి చేసుంటాడు. మనం మన ఏజంటు ద్వారా సి.యం.కి ఇక్కడి నించి సూచనలు పంపచ్చు

ఆగి గట్టిగా వూపిరి పీల్చుకుని చెప్పాడు గర్వంగా నవ్వుతూ —

"రక పాతం లేదు. యుద్ధం లేదు. ఓటమి లేదు. అయినా గెలుపు మనదే. ఆసియా ఖండలోని ఓ పెద్ద దేశంలోని ఆరు కోట్లమంది జనాభా గల ఓ రాష్ట్రం అమెరికా వలస రాష్ట్రంగా మారబోతుంది. ఇదే ఈ ఆపరేషన్ టాపుల్ ప్రపోజల్. ఎంత మంది డబ్బు కోరారో ఆ వివరాలు ఉన్నాయి. ఈ బడ్జెట్ అత్యధికం కాబట్టి ప్రెసిడెంట్ సమ్మతి కావాలి. ప్రెసిడెంట్ అనుమతిస్తే మిగతాది నేను చూసుకుంటాను." చెప్పాడు సి.ఐ ఏ. డైరెక్టర్ డికెన్సన్.

ప్రెసిడెంట్ కొన్ని క్షణాలు ఆలోచించి అడిగాడు.

"ప్రజాస్వామ్యంకో ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులు డబ్బుకి ఇలా అమ్ముడు పోయే నైజంగల వాళ్ళన్న అత్యంత అంతరంగం రహస్యం ఎలా తెలుసుకున్నారు!"